ఎల్ఆర్ఎస్ గడువు పెంపు

మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 2: లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం 2020 కింద దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 30 వరకు వాటిని పరిష్కరించుకునేందుకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఫిబ్రవరి 20న ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులన్నింటినీ పరిష్కరించాలని పేర్కొంటూ అందుకోసం మార్చి 31 వరకు గడువును విధించారు. ఎల్ఆర్ఎస్ ఫీజు, చార్జీలలో 25 శాతం రిబేటును కల్పించారు. అయితే ఎల్ఆర్ఎస్ కోసం వచ్చిన దరఖాస్తులు వేలల్లో ఉండడం, వందల్లో మాత్రమే ఫీజులు చెల్లించే అవకాశం రావడంతో తాజాగా మరో నెలరోజులు గడువును పెంచుతూ బుధవారం ప్రభుత్వం జీవో నం 182ను విడుదల చేసింది.

మెరుగైన వైద్య సేవలందించాలి: కలెక్టర్

భీమారం: నిబ్బందికి పలు సూచనలు చేస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల అర్బన్, మార్చి 2: ప్రభుత్వ దవాఖానలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్‌లో గల పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దవఖానకు వచ్చే ప్రజలు, రోగులతో మర్యాదగా వ్యవహరిస్తూ మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. దవాఖాన పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని, వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

భూములు క్రమబద్ధీకరించుకోవాలి

భీమారం, ఏప్రిల్ 2: ప్రభుత్వం ఎల్ఆర్ఎస్-2020 పథకంలో భాగంగా లే -అవుట్ లేని భూములను సకాలంలో రుసుం చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి ఎల్ఆర్ఎస్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ పని తీరును పరిశీలించారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని నర్సరీని పరిశీలించారు. ఇక్కడ ఎంపీడీవో మధుసూదన్, ఎంపీవో సతీష్‌రెడ్డి, భీమారం జీపీ కార్యదర్శి కృష్ణమూర్తి ఉన్నారు.

జాతీయ ఈఎంటీ దినోత్సవం

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 2: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 108 జిల్లా కార్యాలయంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల 108 ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్, కార్యనిర్వహణ అధికారి సంపత్‌ల ఆధ్వర్యంలో ఈఎంటీ వాహన సిబ్బంది జాతీయ ఈఎంటీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకొన్నారు.

దండేపల్లి: పాపన్నగౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

కాసిపేట: సోమగూడెంలో నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

ఆదర్శం.. సర్దార్ పాపన్నగౌడ్

మంచిర్యాల, ఆసిఫాబాద్ కుమ్రంభీం జిల్లాలోని పలు గ్రామాల్లో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వేడుకల్లో పాల్గొని పాపన్నగౌడ్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాలను పకంచేసి తనకు ఉన్న కొద్దిపాటి సైన్యం, ఆయుధ సంపత్తితో గోల్కొండ కోటతో పాటు తెలంగాణలోని 32కోటలను జయించిన సర్దార్ పాపన్నగౌడ్‌ను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

• గౌడ సంఘాల ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు • నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

రామకృష్ణాపూర్: పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం సభ్యులు

దండేపల్లి, ఏప్రిల్2: మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో మండలాధ్యక్షుడు బండి రవి గౌడ్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ గౌడ సంఘం గౌరవాధ్యక్షుడు పుల్ల లక్ష్మీనారాయణగౌడ్, ఉపాధ్యక్షుడు పోడేటి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి బొమ్మగోని రమేశ్‌గౌడ్, దండేపల్లి గ్రామ అధ్యక్షుడు కుమారస్వామిగౌడ్, గౌరవ సలహాదారుడు శ్రీనివాస్‌గౌడ్, నారాయణగౌడ్, సత్యాగౌడ్, తిరుపతిగౌడ్, చంద్రగౌడ్, మల్లాగౌడ్ ఉన్నారు.

కాసిపేట, ఏప్రిల్ 2: సోమగూడెం చౌరస్తాలో గౌడ సంఘం నాయకులు పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ గౌడ సంఘం అధ్యక్షుడు బైరగోని సిద్ధయ్య, ఉపాధ్యక్షుడు సుధా కర్, కార్యదర్శి కృష్ణ, యువ నేతలు ప్రశాంత్, సాయి ప్రకాశ్, రామ్, హేమంత్, సుమంత్ ఉన్నారు.

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 2: పట్టణం గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ సంఘం అధ్యక్షుడు గండి కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బొమ్మ భూమయ్యగౌడ్, ఉపాధ్యక్షులు తాళ్లపెల్లి కుమారస్వామి, నల్లగొండ నర్సింగంగౌడ్, గౌరవాధ్యక్షుడు కంభగోని సుదర్శన్‌గౌడ్, నీలం శ్రీనివాస్‌గౌడ్, దీకొండ శ్యామ్‌గౌడ్, ప్రచార కార్యదర్శి తాళ్లపల్లి నరేశ్‌గౌడ్, సభ్యులు, తదితరులు ఉన్నారు.

తిర్యాణి, ఏప్రిల్2: మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ఆవరణలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ మోకు దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మార్క శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు టీఎస్ గౌడ్, గౌడ సంఘం, మోకుదెబ్బ మండలాధ్యక్షుడు లచ్చాగౌడ్, జుంగోని అశోక్ గౌడ్, నాయకులు గుర్రపు బాపగౌడ్, రంగు లచ్చాగౌడ్, గున్నాల సత్తయ్యగౌడ్, రంగు అంజాగౌడ్, గుర్రపు సాయిగౌడ్, తదితరులు ఉన్నారు.

బెజ్జూర్, ఏప్రిల్ 2: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో పాపన్నగౌడ్ చిత్రపటానికి ఎమ్మెల్సీ దండె విఠల్, గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ సింగిల్‌విండో చైర్మన్ కుర్సింగ ఓంప్రకాశ్, మాజీ జడ్పీటీసీ పంద్రం పుష్పలత, తదితరులు ఉన్నారు.

జన్నారం, ఏప్రిల్ 2: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి గౌడ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ జిల్లా నాయకులు బాలసాని శ్రీనివాస్‌గౌడ్, మూల భాస్కర్‌గౌడ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు సిటిమల భరత్‌కుమార్, గాజుల లింగన్నగౌడ్, బీసీ సంఘం కన్వినర్ కోడూరి చంద్రయ్య, కడార్ల నర్సయ్య, సత్తి, అశోక్, శంకర్, తదితరులు ఉన్నారు.

ఆస్తిపన్ను చెల్లింపుపై రాయితీ

మంచిర్యాలటౌన్/మందమర్రి, ఏప్రిల్ 2: మందమర్రి మున్సిపాలిటీ ప్రజలు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్నును ఏక మొత్తంలో చెల్లిస్తే ఐదు శాతం రాయితీ లభిస్తుందని మంచిర్యాల, మందమర్రి మున్సిపల్ కమిషనర్లు తౌటం శివాజీ, తుంగపిండి రాయలింగు బుధవారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30లోగా ఆస్తి పన్ను మొత్తాలను చెల్లించి రాయితీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కొమురయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి, ఏప్రిల్ 2: మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ బోయిని కొమురయ్య కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పరామర్శించారు. బుధవారం మంచిర్యాల పట్టణంలోని అమ్మగార్డెన్స్ ఏరియాలో నిర్వహించిన దశదిన కర్మకు ఆయన హాజరయ్యారు. కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ పట్టణాధ్యక్షుడు సబ్బని అరుణ్‌కుమార్, నాయకుడు జెట్టి మురహరిరావు, ఉద్యమ నాయకుడు గజెల్లి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

బాధిత కుటుంబీకులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్

లక్షెట్టిపేట, ఏప్రిల్ 2: మున్సిపల్ పరిధిలోని 9వార్డులో దర్శనాల నర్సవ్వ, కంచర్ల రాజేశం, రంగంపేటలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల కమిటీ అధ్యక్షుడు చిప్పకుర్తి నారాయణ తండ్రి ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబ సభ్యులను బుధవారం మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్‌రావు పరామర్శించారు. రంగంపేటలో చిప్పకుర్తి ఆశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు సురకంటి మహేందర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు తోటపల్లి మహేందర్, నాయకులు కలమడుగు లింగయ్య, బత్తిని వరుణ్ కుమార్, మారు శేటి సుమన్, వంశీ, జనార్దన్, రవితేజ, నవీన్, అక్షయ్, ఉన్నారు.

రైతులకు సాంకేతిక సలహాలు

మందమర్రి రూరల్, ఏప్రిల్ 2: వివిధ పంటల సాగులో రైతులు విరివిగా సాంకేతిక పరమైన సలహాలు, సూచనలు వ్యవసాయశాఖ అధికారుల నుంచి మాత్రమే పొందాలని చెన్నూరు ఏడీఏ బానోత్ ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం సండ్రోన్‌పల్లిలో రైతులకు అవగాహన కల్పించారు. ఇక్కడ ఏఈవోలు ముత్యం తిరుపతి, కనకరాజు, రైతులు, తదితరులు ఉన్నారు.

గోవింద్‌రావ్ కుటుంబానికి పరామర్శ

కెరమెరి, ఏప్రిల్ 2: కుమ్రంభీం పోరాట ఆశయ సాధకుడు, ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) వ్యవస్థాపకుడు కొరెంగ గోవింద్‌రావ్ కుటుంబాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు పరామర్శించారు. ఇటీవల గోవింద్‌రావ్ మృతి చెందగా ఆదివాసీ సంప్రదాయ రీతిలో నివాళులర్పించారు. ఇక్కడ ఏఎంసీ మాజీ చైర్మన్ మునీర్ అహ్మద్, మాజీ సర్పంచ్ కుమ్రం నాణేశ్వర్, నాయకులు కుమ్రం భీమ్‌రావ్, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

తైబజార్ వేలం రద్దు చేయాలి

కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు, మాజీ ఎమ్మెల్యే

కాగజ్‌నగర్, ఏప్రిల్ 2: కాగజ్‌నగర్ పట్టణంలోని ఇందిరా మార్కెట్ తైబజార్ వేలం పాట రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, బీఆర్ఎస్ నియోజకవర్గ కన్వీనర్ లెండుగురే శ్యాంరావు, వ్యాపారులు బుధవారం మున్సిపల్ కమిషనర్ అంజయ్యకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తైబజార్ పన్ను వసూలు చేయాడంతో చిరు వ్యాపారులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. ఎలాంటి పన్నులు వసూలు చేయాకూడదని, వ్యాపారాలు నిర్వహించడానికి వెసులుబాటు కల్పించాలని కోరారు. మార్కెట్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి కమిషనర్‌కు వినతిపత్రం అందించారు.

పన్ను వసూలు చేయాకూడదని నిరసన

కాగజ్‌నగర్‌లోని ఇందిరా మార్కెట్‌లో తైబజార్ పన్నులు వసూలు చేయకూడదని బుధవారం వ్యాపారులు బంద్ నిర్వహించి నిరసన తెలిపారు. మున్సిపల్ అధికారులను సంప్రదించగా, ఇటీవల ప్రత్యేకాధికారి అనుమతులతో తైబజార్ వేలం నిర్వహించామని, అనుమతులతోనే తైబజార్ పన్నులు వసూలు చేశామన్నారు.

పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

నస్పూర్, ఏప్రిల్ 2: గత ఫిబ్రవరి 2న మంచిర్యాలలో నిర్వహించిన ఐఎస్‌టీఎస్‌వో పరీక్షలో మంచిర్యాలలోని లక్ష్మీనగర్ శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో విద్యార్థులను ఏజీఎం అరవిందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఆయూబ్, కో ఆర్డినేటర్ నాగరాజు, డీన్ ప్రియాంక అభినందించారు.

సీఎంపీఎఫ్ ఫండ్‌కు టన్నుకు ₹10 అదనంగా జమ

శ్రీరాంపూర్, ఏప్రిల్ 2: కోల్ ఇండియా సీఎంపీఎఫ్ ఫండ్ పెంపొందించేందుకు యాజమాన్యం టన్నుకు రూ.10 అదనంగా జమ చేయడానికి నిర్ణయించిందని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ ఒక ప్రకానలో పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం కూడా ప్రతి టన్ను బొగ్గుపై రూ.10 పెన్షన్ ఫండ్‌కు జమ చేయాలని సింగరేణి విశ్రాంతీయులు కోరుతున్నారు.

అంబలి పంపిణీ కేంద్రం ప్రారంభం

కన్నెపల్లి, ఏప్రిల్ 2: మండల కేంద్రంలోని ఆటో స్టాండ్ వద్ద పుల్లూరి తారాబాయి-పుల్లూరి మల్లయ్య జ్ఞాపకార్థం మాజీ సర్పంచ్ పుల్లూరి సురేఖ-రాజయ్య బుధవారం అంబలి పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ సత్యనారాయణ, బీఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, రాజయ్య ఉన్నారు.

ఉపాధి కూలీలపై తేనెటీగల దాడి

కోటపల్లి, ఏప్రిల్ 2: ఉపాధి పనుల కోసం అటవీ ప్రాంతానికి వెళ్లిన కూలీలపై తేనెటీగలు దాడి చేయడంతో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. పని చేసే ప్రదేశంలో కూలీలపై ఒక్కసారిగా తేనెటీగలు దాడి చేశాయి. ఈ క్రమంలో లింగయ్య, స్వరూప, బానయ్య, రాజు, సమ్మక్క, అంకమ్మ, బాపునకు తీవ్ర గాయాలు కాగా, చెన్నూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

అధికారులపై వేటు

• డీసీఎస్‌వోకు షోకాజ్ నోటీస్
• కొటాల డీటీ సస్పెండ్

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్/కొటాల, ఏప్రిల్ 2: విధులపై నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్‌ధోత్రే వేటు వేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీలో అలసత్యం వహించిన జిల్లా పౌర సరఫరాల అధికారి(డీసీఎస్‌వో) బాబా వినోద్‌కి కలెక్టర్ బుధవారం షోకాజ్ నోటీసు జారీ చేశారు. దీంతో పాటు డీసీఎస్‌వో విధులకు సరిగ్గా హాజరు కావడంలేదని, ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణికి హాజరు కావడం లేదని, ఉన్నతాధికారుల ఫోన్ లకి సరైన స్పందన ఇవ్వడం లేదని నోటీసులో పేర్కొన్నారు. దీనిపై రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు.

కొటాల డీటీ సస్పెండ్..

కొటాల నాయబ్ తహసీల్దార్ ఎండీ మస్కుర్ అలీని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2023లో చింతలమానేపల్లి డీటీగా ఉన్న సమయంలో ఇన్‌చార్జి తహసీల్దార్‌గా విధులు నిర్వహించారు. ఆ సమయంలో చింతలమానేపల్లి మండలం బాలాజీ అనుకోడ శివారులోని సర్వే నంబర్ 65/193/3 నంబర్‌లో ఉన్న నీలం అశోక్ పేరిట ఎకరం భూమిని నిబంధనలకు విరుద్ధంగా రిటైర్డ్ తహసీల్దార్ కామ్రె రావూజీ భార్య కామ్రె రేవాబాయి పేరిట 2023 జూన్30న విరాసత్ చేశారు. ఎలాంటి సంబంధం లేని రేవాబాయి పేరిట విరాసత్ చేయడంపై బాధితుడు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా విచారణ చేపట్టి గత నెల 28న నివేదికను కలెక్టర్‌కు అందించారు. నిబంధనలకు విరుద్ధంగా లావుని పట్టాను ఇతరులకు పట్టా చేసిన డీటీ మస్కుర్‌అలీని సస్పెండ్ చేశారు.

ఆర్థిక పురోగతి సాధించాలి

మందమర్రి, ఏప్రిల్ 2: మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక పురోగతి సాధించాలని డీఆర్‌డీవో కిషన్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని సమాఖ్య కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో స్త్రీనిధి రుణాల లక్ష్యాన్ని సాధించి మొదటి స్థానంలో నిలిచి ఆవార్డును అందుకున్న టీఎంసీ రఘురాంతో పాటు సమాఖ్య పతాధిపతులు సంధ్య, రాధను డీఆర్‌డీవో శాలువాలతో సన్మానించి అభినందించారు. మెప్మాలో ఆర్పీల పనితీరు బాగుందని ఆయన ప్రశంసించారు. ఇక్కడ స్త్రీనిధి రీజినల్ మేనేజర్ వెంకటరమణ, సంస్థాగత నిపుణురాలు స్వర్ణలత, జిల్లా సమాఖ్య పతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మంచిర్యాల వాసి మృతి

మంచిర్యాల అర్బన్, మార్చి 1: జిల్లా కేంద్రంలోని రాంనగర్ ఏరియాకు చెందిన ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మంగ భర్త విజయ్ (53) బుధవారం హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. తెల్లవారుజామున కారులో హైదరాబాద్‌కు వెళ్లి తిరిగివస్తున్న క్రమంలో ఓఆర్ఆర్ పై లారీ ఢీకొట్టడంతో చనిపోయారు. విజయ్ మృతిపై పలువురు నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

అర్హులందరికీ సన్నబియ్యం

• కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్‌ధోత్రే
• ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ

రెబ్బెన: లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న కలెక్టర్ వెంకటేశ్‌ధోత్రే, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

బెజ్జూర్: లబ్ధిదారులకు సన్నబియ్యం అందజేస్తున్న ఎమ్మెల్సీ డండె విఠల్

రెబ్బెన, ఏప్రిల్ 2: అర్హులైన నిరుపేదలకు సర్కారు అందిస్తున్న సన్నబియ్యం అందేలా చర్యలు తీసుకుంటామని ఆసిఫాబాద్ కుమ్రంభీం కలెక్టర్ వెంకటేశ్‌ధోత్రే పేర్కొన్నారు. మండల కేంద్రంలోని చౌకధరల దుకాణంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్‌తో కలిసి లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసారు. కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 314 పౌరసరఫరా దుకాణాల ద్వారా ప్రతి రేషన్‌కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బియ్యం పంపణిలో అక్రమాలు జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ, పేదవారికి సన్నబియ్యంతో భోజనం పెట్టాలని అలోచన రావడం మంచి పరిణామం అని అన్నారు. భవిష్యత్‌లో ఈ పథకానికి ఎలాంటి ఆటంకాలు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. నూతన రేషన్ కార్డులు కూడా వెంటనే మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో లోకేశ్వర్‌రావు, డీపీవో భిక్షపతి, తహసీల్దార్ రామ్మోహన్‌రావు, ఎంపీడీవో శంకరమ్మ, పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, ఆర్‌టీఏ మెంబర్ లావుడ్య రమేశ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రంగు మహేశ్‌గౌడ్, పలువురు ఉన్నారు.

బెజ్జూర్, ఏప్రిల్ 2: మండల కేంద్రంతో పాటు కుశ్నపల్లి, సలుగుపల్లి గ్రామాల్లో బుధవారం లబ్ధిదారులకు ఎమ్మెల్సీ దండె విఠల్ సన్న బియ్యం పంపిణీ చేశారు. ఇక్కడ ఏవో నాగరాజు, మండల నాయకులు ఉన్నారు.

చింతలమానేపల్లి, ఏప్రిల్2: బాలాజీ అనుకోడలోని రేషన్ షాపులో సన్న బియ్యం పథకాన్ని ఎమ్మెల్సీ విఠల్ బుధవారం ప్రారంభించారు. ఇక్కడ తహసీల్దార్ మునావర్ షరీఫ్, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దుబ్బుల నాన య్య, నాయకులు ఉన్నారు.

కెరమెరి, ఏప్రిల్ 2: ఝరి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కుమ్రంభీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారి ప్రారంభించారు. అంతకు ముందు మండల పరిషత్‌లో ఇందిరమ్మ మోడల్ గృహం పనులు, రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణతోపాటు నర్సరీలోని మొక్కలను పరిశీలించారు. ఇక్కడ జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, తహసీల్దార్ దత్తుప్రసాద్‌రావు, ఎంపీడీవో మహ్మద్ అష్ఫుద్‌పాషా, డిప్యూటీ తహసీల్దార్ గోడం సంతోష్‌కుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఎండీ మునీర్‌అహ్మద్, ఎస్‌హెచ్ఆర్వో జిల్లా కన్వీనర్ ఇందిరా ఉన్నారు.

జైనూర్, ఏప్రిల్ 2: మండల కేంద్రంలోని చౌక ధరల దుకాణాలను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి సందర్శించారు. తర్వాత మండల పరిషత్‌లో రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్‌ను సందర్శించారు. తర్వాత మండల కేంద్రంలోని నర్సరీని సందర్శించారు. ఇక్కడ జీపీ ఇన్‌చార్జి ఈవో కే ఆనంద్‌రావ్, తదితరులు ఉన్నారు.

పెంచికల్ పేట్, ఏప్రిల్2: లోద్దల్లి గ్రామంలో బుధవారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా ప్రారంభించారు. ఇక్కడ తహసీల్దార్ వెంకటేశ్వరరావు, అధికారులు ఉన్నారు.

ఉద్యోగోన్నతితో మరింత భాధ్యత

• రామగుండం కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

మంచిర్యాల అర్బన్, మార్చి2: ఉద్యో గోన్నతులతో మరింత బాధ్యత పెరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పేర్కొన్నారు. హెడ్ కానిస్టెబుల్‌గా పదోన్నతి పొందిన 51మంది కానిస్టేబుళ్లను బుధవారం అభినందించి, ర్యాంక్ పదోన్నతి చిహ్నం అందజేసి శుభాకాక్షలు తెలిపారు. ఇక్క డ అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెష ల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, ఏవో శ్రీనివాస్, ఆర్ఐ శ్రీనివాస్, సూపరింటెండెంట్లు సందీప్, మనోజ్‌కుమార్, సీసీ హరీశ్, తదితరులు ఉన్నారు.

నిషేధాజ్ఞలు కొనసాగింపు

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం, అనుమతి లేకుండా డీజేలు, డ్రోన్‌లు వినియోగించడం విధించిన నిషేధాజ్ఞలు కొనసాగిస్తున్నట్లు రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిషేధాజ్ఞలను మే 1 వరకు కొనసాగుతాయని తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నిర్వాసితులతో సమావేశం

కాసిపేట, ఏప్రిల్ 2: కళ్యాణిఖని ఓపెన్ కాస్ట్ నిర్వాసిత దుబ్బగూడెం గ్రామస్తులతో బుధవారం ఆర్‌అండ్‌ఆర్ నూతన పునరావాస కాలనీలో ఆర్డీవో హరికృష్ణ ఆధ్వర్యంలో రెవె న్యూ, సింగరేణి అధికారులతో కలిసి సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను అధికారులకు వివరించారు. పునరావాసం కోసం ఏర్పాటు చేసిన కాలనీలో ప్లాట్ల పట్టాలు, పరిహారం ప్యాకేజీని త్వరలో అందించి, సమస్యలు పరిష్కరిస్తామని ఆర్డీవో తెలిపారు. ఇక్కడ ఎస్‌వోటూ జీఎం విజయప్రసాద్, సివిల్ ఎస్ఈ రాము, ఎస్టేట్ ఆఫీసర్ నవనీత ఉన్నారు.

రాత్రివేళ లో రోడ్లపైకి రావొద్దు

మంచిర్యాల అర్బన్, మార్చి 2: జిల్లా కేంద్రంలో రాత్రి 10దాటిన తర్వాత ఎవరూ కడా అనవసరంగా రోడ్లపైకి రావొద్దని మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ సూచించారు. బుధవారం ఎన్టీఆర్ నగర్‌లో సాయంత్రం 5నుంచి నుంచి రాత్రి 8గంటల వరకు ఇంటింటికి వెళ్లి నిర్బంధ తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి ఇబ్బందులున్న 100డయల్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలి

కోటపల్లి, ఏప్రిల్ 2: తెలంగాణ మంత్రి వర్గంలో బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలని గిరిజన విద్యార్థి సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గుగులోత్ బాపునాయక్ డిమాండ్ చేశారు. బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి ముట్టడి కార్యక్రమం నిర్వహించగా, బాపునాయక్‌తో పాటు రఘునాయక్‌ను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. మంత్రివర్గంలో చోటు కల్పించేవరకు పోరాటం చేస్తామన్నారు.

కాసిపేట, ఏప్రిల్2: మండలంలోని సేవాలాల్ సేన నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి దేవాపూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, లంబాడీతండా(డీ) మాజీ సర్పంచ్ అజ్మీరా తిరుపతినాయక్